బీఆర్ఎస్ నాయకులకు గుర్తింపు ఉంటుంది..

ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

బీఆర్ఎస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా నంది కంటి శ్రీధర్‌ను నియమించిన సందర్భంగా ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి అల్వాల్‌లోని ఆయన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా అందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డోలి రమేశ్, సీఎల్ యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. *– మల్కాజిగిరి, అక్టోబర్ 6*

ఆర్‌సీసీ పనులు ప్రారంభం

ఆర్‌సీసీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తదితరులు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 6: వినాయక నగర్ డివిజన్ కాకతీయనగర్‌లో శుక్రవారం రూ.60లక్షల నిధులతో నూతన ఆర్‌సీసీ పైపులైన్ల పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమానికి స్థానిక కార్పొటర్ క్యానం రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌసుద్దీన్, ప్రభాకర్‌రెడ్డి, కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సాగర్, వెంకటేశ్, కాంట్రాక్టర్లు శ్యాం, డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాశ్, సాయినరేశ్, సోమనాథ్, రమేశ్, నరేందర్, అబ్దుల్ ఖాదీర్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

కార్పొరేటర్ సబితాకిశోర్

వెంకటాపురం డివిజన్ భూదేవినగర్‌లోని పార్కులో పవర్ బోర్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్కాజిగిరి, అక్టోబర్ 6: పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. శుక్రవారం భూదేవినగర్‌లోని పార్కులో పవర్ బోర్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబితాకిశోర్ మాట్లాడుతూ.. పార్కుల్లో ల్యాంగ్ స్కేప్ గార్డన్, పిల్లల ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. డివిజన్‌లోని అన్ని పార్కులను అధికారులతో సర్వే చేయించి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ భాస్కర్, అనిల్‌కిశోర్, ప్రభాకర్, శేఖర్, సయ్యద్ మోసిన్, సంతోష్, సాయికుమార్, శ్రీనివాస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ మహాసభలు

మల్కాజిగిరి, అక్టోబర్ 6: భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్, ఆటో అండ్ టాక్సీ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలు నిర్వహిస్తున్నట్లు బీఎంఎస్ నాయకుడు శంకర్ తెలిపారు. శుక్రవారం మల్కాజిగిరిలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. 8న మహా సభలను మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డన్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగేశ్, ఐలయ్య, శ్రీనివాస్, రంగారావు, శేఖర్, కృష్ణ, భాస్కర్, నరసింహ, ప్రభాకర్, సతీశ్, ఆంజనేయులు, మల్లేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సీఎం అల్పాహారం

- మల్కాజిగిరి నియోజకవర్గంలో 52 స్కూళ్లలో 9,095 మందికి లబ్ధి
- ప్రారంభించిన అడిషనల్ కమిషనర్ కేనడి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

ఓల్డ్ అల్వాల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అల్పాహారం వడ్డిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 6 : ప్రభుత్వ స్కూళ్లల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అడిషనల్ కమిషనర్ కేనడి అన్నారు. శుక్రవారం ఓల్డ్ అల్వాల్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు 'సీఎం అల్పాహారం' కార్యక్రమాన్ని అడిషనల్ కమిషనర్ కేనడి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ కేనడి మాట్లాడుతూ.. ప్రభుత్వ స్కూల్‌లో చదువుకుంటున్న పేద విద్యార్థులు పోటీ పపంచంలో రాణించాలని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువులో రాణించాలంటే పోషకాహారాలతో కూడిన భోజనం అవసరమన్నారు. కొంత మంది విద్యార్థులు ఉదయం ఇంట్లో తినకుండా స్కూల్‌కు రావడంతో అస్వస్థతకు గురవుతున్నట్లు గుర్తించామన్నారు. సీఎం కేసీఆర్ విద్యార్థులు అల్పాహారం పథకం ప్రారంభించడం హర్షణీయమన్నారు. విద్యార్థులకు ఉదయాన్నే స్కూల్‌లో అల్పాహారం పెట్టడంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువులో రాణిస్తారన్నారు. మల్కాజిగిరి సర్కిల్‌లో 25, అల్వాల్ సర్కిల్‌లో 27 స్కూళ్లల్లో 9,095 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. అల్పాహారం ప్రారంభం కావడంతో విద్యార్థులు హాజరు పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ సుధ, ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, ఏఎంహెచ్ఓ మంజుల, ఈఈ రాజు, స్వామి, టీచర్లు వీణ, నిర్మలరెడ్డి, మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జయహో సీఎం కేసీఆర్..

ఉదయాన్నే అల్పాహారం పెడుతుండటంతో జయహో సీఎం కేసీఆర్. కలలో కూడా ఊహించని మంచి రోజు వచ్చింది. కడుపునిండా అల్పాహారం పెట్టారు. చాలా ఆనందంగా ఉన్నది. మాది పేద కుటుంబం. చదువుకోవాలనే తపన నాకుంది. బాగా చదువుకుని స్కూల్‌కు, తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తాను. ఇక్కడ అన్ని వసతులు ఉన్నాయి. భోజన సౌకర్యం కల్పించిన సీఎం కేసీఆర్‌కు వందనాలు. *– పి.రమ్య, తొమ్మిదవ తరగతి*

స్కూల్‌లో అల్పాహారం బాగుంది..

స్కూల్‌లో అల్పాహారం బాగుంది. ఇంట్లో ఉదయాన్నే సమయానికి వంట కాకపోతే స్కూల్‌కు టైం అవుతుందని తినకుండానే పరుగెత్తుతూ వచ్చాను. ఉదయాన్నే ఆకలితో అలమటించేదాన్ని. దీంతో చదువుపైన శ్రద్ధ పెట్టేదాన్నికాదు. ఇప్పుడు పదో తరగతి చదువుతున్నాను. స్కూల్‌లో అల్పాహారంతో పాటు మధ్యాహ్నం భోజనం పెడుతున్నారు. ఆనందంగా ఉంది. *– షణ్ముఖ ప్రియ, పదో తరగతి*

ఓల్డ్‌అల్వాల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అల్పాహారం తింటున్న విద్యార్థులు

బాగా చదువుకుంటా..

స్కూల్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఉదయాన్నే అల్పాహారం పెడుతుండటం సంతోషం. కొన్ని సార్లు ఇంట్లో అన్నం లేక తినకుండానే స్కూల్‌కు వచ్చిన రోజులు ఉన్నాయి. ప్రస్తుతం స్కూల్‌కు ఉత్సాహంగా వస్తున్నాం. రోజు తప్పకుండా వచ్చి చదువుకుంటాను. ప్రభుత్వం టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫాంలు ఉచితంగా ఇస్తున్నారు. మాది పేద కుటుంబం. అల్పాహారం పెడుతుండటం సంతోషంగా ఉన్నది. *– మౌనిక, ఎనిమిదవ తరగతి*

తెలంగాణ ప్రభుత్వంలోనే మహిళా సాధికారత

లక్ష్మీసాయిగార్డెన్‌లో కళంజియా మహిళా సమాఖ్య మహాసభలో పాల్గొన్న ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

బీఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్,అక్టోబర్6 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోనే మహిళా సాధికారతను సాధిస్తున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గౌతంనగర్ డివిజన్ పరిధి లక్ష్మీసాయిగార్డెన్‌లో మల్కాజిగిరి కళంజియా సమైఖ్య మహాసభ జరిగింది. కార్పొరేటర్ మేకల రాముయాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళాలు బతుకమ్మలతో ఊరేగింపుగా సభకు తరలివచ్చారు. ముఖ్య అతిథులు మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాఖ్య గ్రూపుల వల్ల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని మహిళా బిల్లు కోసం కూడ మద్దతును ప్రకటించిందన్నారు. మహిళాల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మహిళా శిశు సంక్షేమానికి పౌష్టికాహారం కిట్లును గర్భిణులకు, బాలింతలకు అంగన్‌వాడీల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. చిన్న వైద్యం నుంచి పెద్ద వైద్యం వరకు చేస్తామని తెలిపారు. ప్రతి సోమవారం మల్కాజిగిరిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి అరుంధతి దవాఖానకు తీసువెళ్లి వైద్య సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్, నాయకులు మేకల రాముయాదవ్, కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, రామచందర్, వేణునాయుడు, సత్యనారాయణ, సిద్ధిరాములు, నర్సింగ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్ నుంచి బతుకమ్మలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు, కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్

ప్రజల ఆరోగ్యానికి నేను భరోసా..

మల్కాజిగిరి, అక్టోబర్ 6 : ప్రజల ఆరోగ్యానికి నేను భరోసా ఇస్తున్నాని కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ ఆర్టీసీ కాలనీలో అరుంధతి దవఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మా అమ్మను హాస్పిటల్ పెడుతానని అడిగాను... అమ్మ అంది.. నా పేరు మీద హాస్పిటల్ పెడితే అందరికి ఉచితంగా చికిత్సలు అందజేయాలని కోరింది. దుండిగల్‌లోని అరుంధతి హాస్పిటర్‌లో గుండె ఆపరేషన్‌లు, క్లిష్టమైన శస్త్ర చికిత్సలు, కంటి ఆపరేషన్‌లు, మహిళకు సంబందించి అన్ని చికిత్సలు ఉచితంగా అందజేస్తున్నామన్నాను. మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పల్లె విజయకుమారి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజల శ్రేయస్సుకే పనిచేస్తా

నేరేడ్‌మెట్, అక్టోబర్ 6: మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తానని మాజీ సైనిక విభాగం అధ్యక్షుడు గోపు రమణా రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్కేపురం వైట్ హౌస్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నేషనల్ ఎక్స్‌సర్వీస్ మెన్ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ లింగాల జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, JANGAON:AT JANGAON
I.A.NO. 57 OF 2022 IN
O.S.No.69 OF 2010

Between:
Chirrabudla Uma Rani
... Petitioner/ Plaintiff
AND
Pothireddy Saritha and others
... Respondents/ Defendant no.1 to 11 & Proposed Defendant no. 12 to 35

To
32. Sanjay Kumar Chintala, S/o. Yadagiri Chintala, Age 29 years, Occ: Pvt Employee, R/o. H.No.1-31/1/3, Beside SVS Hospital, Malkajgiri , Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.

NOTICE

That the above case is filed by the petitioner/ plaintiff against the respondents/ respondents/ defendants for partition and separate possession of her share out of the suit schedule properties and she also filed the above main petition for your impleadment as you purchased part of the suit schedule property and said matter is posted on 10-10-2023 for your appearance. If you fail to appear on 10-10-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.
(BY ORDER OF THE HON'BLE COURT)

Sd/- **S.SREEKANTH**
GAJULA RAVINDER
ADVOCATES: BHONGIR